# సీఎం చంద్రబాబు కి అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణలు చెప్పాల్సిందే

### ఢిల్లీలో జరిగిగిన్ ప్రెస్ మీట్ లో ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు డిమాండ్

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 01:



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అంబటి రాంబాబు చేసిన అసభ్య పదజాలం అత్యంత దారుణమని, దీనికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు ధ్వజమెత్తారు. ఆదివారం నాడు ఢిల్లీలో ఎంపీ కృష్ణదేవరాయలు మాట్లాడారు. మంత్రి హోదాను నిర్వహించిన వ్యక్తి ఇలా నడుచుకోవడమనేది వైయస్సార్ పార్టీ సంస్కృతికి నిదర్శనం. దూషించే వారికి, దోచి పెట్టే వారికే పార్టీలో ఎదుగుదల, పదవులు అనే విచిత్ర సంస్కృతి వైసీపీలో ఉందని, అధిష్టానం గత ప్రభుత్వంలో ఇలాంటి వారినే హోదాల్లోకి తీసుకున్నారనేది వారి కార్యకర్తలు, నాయకులు చెప్పుకుంటున్న మాటలని అన్నారు. తిడితేనో, జైలుకెళ్తేనో గుర్తింపు వస్తుంది, సానుభూతిని పొందాలని వైసిపి నాయకులనుకుంటే అదంతా తప్పే, ప్రజలు గమనిస్తూనే ఉన్నారు, వారు క్షమించరు అని చెప్పారు. చెత్త పనులు, చెత్త వాగుడు వాగిన వారికి 2024 లో ప్రజలే గట్టిగా బుద్ధి చెప్పారు, అయినా వారిలో మార్పు రావటం లేదు. రాజకీయాల్లో ఉన్నప్పుడు నాయకులు హుందాగా నడుచుకోవాలి, ఏది ధర్మం? ఏది న్యాయం? ఆలోచించుకొని ఇది కరెక్టేనా అని మాట్లాడాలి. అలాగే ప్రజలు కూడా తప్పు చేసే వారిని క్షమిస్తూ, సానుభూతి చూపిస్తూ, జేజేలు కొట్టినంత కాలం ఈ విపరీత ధోరణికి మార్పు రాదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా అయన స్పష్టం చేశారు

# ప్రశ్నిస్తే దాడులా ఇదే టీడీపీ విష సంస్కృతి సంస్కారమా

### -గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 01: నరసరావుపేటలో కాసు మహేష్ రెడ్డి నివాసంలో ఆదివారం నాడు గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచే తెలుగుదేశం పార్టీ ఒక కొత్త విష సంస్కృతికి అలవాటు చేస్తోందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. లడ్డు కల్తీ అంటూ నిరాధారమైన ఆరోపణలు చేసి అడ్డంగా దొరికిపోయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆ విషయంపై ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రతిపక్ష వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై తప్పుడు సమాచారంతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయిస్తున్నారని ఆరోపించారు. ఈ ఫ్లెక్సీలను ప్రశ్నించినందుకే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత అంబటి రాంబాబు ఇంటిపై దాడికి పాల్పడటం ప్రజాస్వామ్య వ్యవస్థపై నేరుగా దాడి చేయడమేనని అయన పేర్కొన్నారు. ప్రశ్నిస్తే దాడులు చేయడమేనా? ఇదేనా చంద్రబాబు నాయుడు ప్రచారం చేస్తున్న ప్రజాస్వామ్యం అని ఆయన ప్రశ్నించారు. ఇది మొదటిసారి కాదని, గతంలో కాపు నేత వంగవీటి రంగాగారిని కూడా ఇలాగే ద్వేష రాజకీయాలతో, హింసను ప్రేరేపించి అంతమొందించారని ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు కూడా అదే హింసాత్మక రాజకీయ సంస్కృతిని తిరిగి రాష్ట్రంలో నెలకొల్పేందుకు చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజల సమస్యలపై మాట్లాడే ధైర్యం లేక, పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి దుష్ప్రచారం, బెదిరింపులు, దాడులే ఆయుధాలుగా మారాయని అన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ తరహా దాడులకు భయపడదని, ప్రజాస్వామ్య విలువల కోసం, ప్రజల హక్కుల కోసం చివరి వరకు పోరాడుతుందని స్పష్టం చేశారు. ఇలాంటి దాడులకు బాధ్యులైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అయన డిమాండ్ చేశారు.



## మాఘ పౌర్ణమి పవిత్ర వేళ ఆ మహాశివుడు కొలువై ఉన్న అరుణాచల క్షేత్రంలో గిరి ప్రదక్షిణ చేయుటకు భక్తుల పయనం...

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 01 :

నాదెండ్ల: మండలంలోని గణపవరం గ్రామ వాస్తవ్యులు గణపవరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నిర్మాణ కార్యనిర్వాహకులు మండలనేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మాఘపౌర్ణమి సందర్భంగా 25వ అరుణాచల గిరి ప్రదక్షణకు స్వామివారి భక్తులు నాలుగు బస్సులలో సుమారు 200 మంది భక్తులు సిద్ధమయ్యారు. ఈ శుభ సందర్భంగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ , జనసేన పార్టీ యువ నాయకులు మండల నేని చరణ్ తేజ గణపవరం గ్రామంలోని శ్రీ వినాయక స్వామి ఆలయంలో వారి ప్రయాణం సుఖవంతం, శుభప్రదం కావాలని ఆ మహాశివుని దర్శించుకుని క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం జెండా ఊపి బస్సు ప్రయాణాన్ని ప్రారంభించి భక్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అరుణాచలేశ్వర స్వామి కృప అందరికీ చేకూరాలని ఆకాంక్షిస్తూ భక్తులను గిరి ప్రదక్షణకు సాగనంపారు. ఈ దైవకార్యక్రమంలో గణపవరం గ్రామ మాజీ సర్పంచ్ వలేటి హిమవంతరావు , నాగభూషణం,తదితర భక్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై దూషణలకు పాల్పడిన అంబటి రాంబాబుపై చర్యలు తీసుకోండి

### కృష్ణాజిల్లా టిడిపి నాయకులు కార్యకర్తలు.-గూడూరులో టీడీపీ నేతలు నిరసన అంబటి రాంబాబు ఫొటోలకు దిష్టిబొమ్మలు, ఫొటోలను దగ్ధం

మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 01: కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గం గూడూరు మండల కేంద్రమైన గూడూరు సెంటర్లో మండల టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేఖరుల సమావేశం ద్వారా డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం, గూడూరు కూడలిలో అంబటి రాంబాబు ఫోటోలను చెప్పులతో కొడుతూ "డౌన్ డౌన్ అంబటి రాంబాబు" అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపిన అనంతరం ఫోటోలను దిష్టిబొమ్మను, తగలబెట్టడం జరిగింది. తరువాత, అంబటిపై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసిన



గూడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపి నాగబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట వేణు, మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అన్నం హరి రామకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ ఏ బేగ్, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు సమ్మెట రాఘవ ప్రసాద్, మురాల ధనుష్, ఎజ్జు శివాజీ, సుంకర రవి, ఆకులమన్నాడు సర్పంచ్ రఫీ, నీటి సంఘం అధ్యక్షులు వాకా శ్రీనివాసరావు, కటకం నాగమల్లేశ్వరరావు, బత్తిన వీరబాబు, బాసం శెట్టి శ్రీనివాసరావు, కట్రెడ్డి నాగ మురళి, పోతుల రాము,కాట్రగడ్డ సత్యనారాయణ, బొర్రా శ్రీను, పాలగాని సిద్దు, డొక్కు మల్లికార్జునరావు,రాష్ట్ర ముదిరాజ్ సాధికారిక సభ్యులు రాజు, సిరివెళ్ల సుబ్రహ్మణ్యం, బత్తిన బుజ్జి, బచ్చుల రామాంజనేయులు, పోతన రంగ, తోట మారుతి, కోళ్ల నాగరాజు, ఓలేటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

(

# భారత ప్రధాని ఇందిరాగాంధీ జాతీయ సేవా పురస్కారం అందుకున్న ఆప్స్ వ్యవస్థాపకులు -డా. కొల్లూరి చిన్న !

### భారత ప్రధాని ఇందిరా గాంధీ అవార్డు అందుకోవటం చాలా సంతోషంగా ఉంది - . కొల్లూరి !





మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 01:పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు పెడన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) కు మరో అరుదైన గౌరవం లభించింది. భారతదేశ ఏకైక మహిళ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జాతీయ సేవా పురస్కారాన్ని డా. కొల్లూరి అందుకున్నారు. విశాఖపట్నం కి చెందిన దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ విశాఖరత్న కళాపరిషత్ వారు విశాఖపట్నం జిల్లా పౌర గ్రంథాలయంలో 2026 సంక్రాంతి కళా సంబరాల్లో భాగంగా నిర్వహించిన అవార్డుల ప్రధానమహోత్సవం కార్యక్రమంలో


ముఖ్య అతిథులుగా పాల్గొన్న విశాఖపట్నం కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ ప్రముఖ సినీ నిర్మాత డిస్ట్రిబ్యూటర్ దుగ్గివలస దివాకర్ ప్రతిభ క్రీడా అండ్ సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి అడవి రాజు దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ విశాఖరత్న కళాపరిషత్ వ్యవస్థాపకులు పీ ఏ భాస్కరరావు తదితరులు డా. కొల్లూరికి భారత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జాతీయ సేవా పురస్కారం అవార్డును అందజేశారు. సేవా రంగంలో డా. కొల్లూరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత ప్రధాని ఇందిరాగాంధీ అవార్డు గ్రహీత డా. కొల్లూరి మాట్లాడుతూ భారతదేశాన్ని 17 ఏళ్లు పాలించిన ఏకైక మహిళ ప్రధానమంత్రి డైనమిక్ లీడర్ ఇందిరాగాంధీ జాతీయ సేవా పురస్కారం అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కృష్ణాజిల్లా అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ మామిడి ప్రసాదరావు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కృష్ణాజిల్లా పి ఆర్ ఓ ఉదయగిరి గోపాల్ శ్రీ వాసవి విద్యానిధి వ్యవస్థాపక అధ్యక్షులు కొత్త గుండు రమేష్ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం వైద్య శిబిరముల కమిటీ చైర్మన్ ఆత్మకూరి సురేష్ కుమార్ పెడన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాస్ పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కే టీ మురలీకృష్ణ ఆర్యవైశ్య యువజన సంఘం నాయకుడు చిలకల బాలాజీ వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ పెడన అధ్యక్షులు చిట్టూరి పశు పతినాథ్ బాబు శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు మామిడి సావిత్రి కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షులు కొమ్మూరి విజయదుర్గదితరులు డా. కొల్లూరి కి అభినందనలు తెలియజేశారు.

# సమాచార శాఖ డ్రైవర్ వెంకటేశ్వరరావుకు వీడ్కోలు

### అంకితభావంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి సమాచార శాఖకు వన్నె తెచ్చారు - అదనపు సంచాలకులు స్వర్ణలత

మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 01:

కృష్ణా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయ డ్రైవరు కొల్లూరి వెంకటేశ్వరరావు పదవీ విరమణ సందర్భంగా ఆదివారం నగరంలోని లక్ష్మీ టాకీస్ సెంటర్ వద్ద ఎన్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన వీడ్కోలు అభినందన సభకు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు, అధికారులు, సిబ్బంది హాజరై ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు సంచాలకులు మాట్లాడుతూ వెంకటేశ్వరరావు, అప్పగించిన బాధ్యతలను పూర్తి విశ్వసనీయతతో, బాధ్యతాయుతంగా నిర్వహించారని, కష్ట సమయాల్లో కూడా ఉద్యోగ బాధ్యతలను ఇష్టపడి చేశారని సేవలను కొనియాడారు. దాదాపు 31 ఏళ్ల పాటు అంకితభావంతో తన ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించటం గొప్ప విశేషమని, ఆయన నిబద్ధత, సేవా దృక్పథం ఇతరులకు స్ఫూర్తిదాయకం అన్నారు. శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని అభిలాషించారు. అనంతరం సమాచార పౌర సంబంధాల అధికారులు, సిబ్బంది, బంధువులు కొల్లూరి వెంకటేశ్వరరావు, కనకదుర్గ దంపతులను ఘనంగా సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎం వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర సమాచార కేంద్రం ఏడి మోహన్ రావు, సహాయ కార్యనిర్వహక సమాచార ఇంజనీరు జె శ్రీనివాసరావు, డివిజనల్ పౌర సంబంధాల అధికారి జి రాజేష్, ఆడియో విజువల్ సూపర్వైజర్ వివిఎస్ ప్రసాద్, పబ్లిసిటీ అసిస్టెంట్ బి బాలాజీ, విశ్రాంత ఉపసంచాలకులు కె జయరావు, విశ్రాంత డివిజనల్ పౌర సంబంధాల అధికారి ఎస్ శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.




02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# విజయవంతంగా ముగిసిన జిల్లా గ్రామీణ విలేకరుల శిక్షణా తరగతులు

### అధిక సంఖ్యలో హాజరైన జర్నలిస్టులు ఆకట్టుకున్న వక్తల ప్రసంగాలు

ఆసక్తిగా విన్న విలేకరులు

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 1

సి ఆర్ మీడియా రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని కమ్మ కళ్యాణ మండపంలో జరుగుతున్న జిల్లా గ్రామీణ విలేకరుల పునర్చున శిక్షణా తరగతులు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ శిక్షణ తరగతులకు జిల్లా నుండి జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ బాబు మాట్లాడుతూ జర్నలిస్టులు నిజాలను నిగ్గు తేల్చాలని ఉన్నది ఉన్నట్లుగా సమాజానికి తెలిసేలా వార్తలు రాయాలని సూచించారు. రెండో రోజు కార్యక్రమంలో భాగంగా సోషల్ మీడియా వేదికల వినియోగం, వార్తల ధృవీకరణ పద్ధతులు, ఫేక్ న్యూస్ నివారణ, డిజిటల్ జర్నలిజం నైపుణ్యాలపై నిపుణులు ప్రత్యేక శిక్షణ అందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు సోషల్ మీడియాను సమర్థంగా ఉపయోగించుకునే విధానాలపై అవగాహన కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గ్రామీణ విలేకరులు ఈ తరగతుల్లో ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం విలేకరుల వృత్తి నైపుణ్యాలను పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని వక్తలు అభిప్రాయపడ్డారు. అనంతరం శిక్షణ తరగతులకు హాజరైన జర్నలిస్టులందరికీ గుంటూరు లలిత హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ కార్డులను, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే, సి ఆర్ ప్రెస్ మీడియా అకాడమీ సభ్యులు, జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారు



